S.C. మందక్కి ఇతరులు

వర్సెస్

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సేవల సంచాలకులు మరియు ఇతరులు

ఫిబ్రవరి 29, 1996

[K. రామస్వామి మరియు G.B. పట్టనాయక్, న్యాయమూర్తులు]

*సేవా చట్టం:*

*కర్నాటక ప్రభుత్వ సేవలు (సమయానుకుల పురోగతి) నియమాలు/కర్నాటక ప్రభుత్వ సేవలు' (సీనియార్టీ) నియమాలు:*

*నియమాలు 3, 16/నియమము 6 – పది సంవత్సరముల సేవను పూర్తిచేసుకున్నప్పటికి, పై ఉద్యోగమునకు పదోన్నతి లభించని వారికి ముందస్తు వేతన వృద్ధి – ఇతర పదవులకు బదిలీ కొరకు స్వచ్ఛంద కోరిక – స్వచ్ఛంద బదిలీ చెందిన పదివి నందు చేరిన నాటి నుండి పది సంవత్సరముల కాలాన్ని లెక్కించాలి – పదోన్నతి కొరకు సీనియార్టీని నిర్ణయించుట కొరకు ఈ సర్వీస్ లెక్కలోనికి రాదు – ముందస్తు వేతన పెంపు కొరకు ఈ పది సంవత్సరముల సర్వీస్ లెక్కలోనికి తీసుకొనరాదు.*

సివిల్ అప్పీలు అధికార పరిధి: సివిల్ అప్పీలు నెం.3497/1996.

కర్నాటక పరిపాలన ట్రిబ్యూనల్, బెంగళూరు A.నెం.1545/1992 నందు 13.1.93 నాడు ప్రకటించిన తీర్పు మరియు ఉత్తర్వుల నుండి.

అప్పీలుదారు తరపున పి.ఆర్. రామసేశ్.

ప్రతివాది తరపున ఎం. వీరప్ప.

న్యాయస్థానము ఈ క్రింది ఉత్తర్వులను ప్రకటించింది.

అనుమతి మంజూరు చేయబడింది.

మేము ఇరువైపుల న్యాయవాదుల వాదనలను విన్నాము. మే 3, 1939 నాడు అప్పీలుదారు కుటుంబ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సేవల విభాగం యందు జూనియర్ లాబొరేటరీ టెక్నీషియన్ గా నియమించబడినాడు. అదే శాఖలో 1వ డివిజన్ అసిస్టెంట్ గా బదిలీ, పోస్టింగ్ కోసం 1986 సెప్టెంబర్ 16న దరఖాస్తు చేసుకున్నాడు. అక్టోబర్ 28, 1986 నాటి ఉత్తర్వుల ద్వారా అతను 1వ డివిజన్ అసిస్టెంట్ గా అదే శాఖ యందు నియమింపబడినాడు. 1986 అక్టోబర్ 28న అదే శాఖలో 1వ డివిజనల్ అసిస్టెంట్ గా నియమితులయ్యారు. కర్ణాటక సివిల్ సర్వీసెస్ (సమయానుకూల పురోగతి) నియమాలు, 1983 ప్రకారం 10 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకుని ఉన్నత పోస్టుకు పదోన్నతి పొందని అభ్యర్థికి రూల్ 16 కింద ముందస్తు వేతన పెంపుకు ఇస్తారు. 1989వ సంవత్సరమునందు అప్పీలుదారు అట్టి ప్రయోజనాన్ని మంజూరు చేయమని దరఖాస్తు చేసుకున్నాడు. అక్టోబర్ 15, 1989 నాటి ఉత్తర్వుల ద్వారా అది తిరస్కరింపబడినది. దాని ఫలితంగా, అతను పరిపాలన ట్రిబ్యూనల్ ముందు ఒక నివేదన దాఖలు చేసినాడు. ట్రిబ్యూనల్ జనవరి 13, 1993 నాడు దరఖాస్తు నెం.1545/92 ని కొట్టివేసింది. అందువలన ప్రత్యేక అనుమతి ద్వారా ఈ అప్పీలు.

అప్పీలుదారుడి న్యాయవాది శ్రీ పి.ఆర్. రమేశ్ నియమములలోని, నియమము 3 లోని క్లాజ్ (a) యొక్క వివరణాత్మకమైన ప్రమాణాలను, వర్క్ చార్జెడ్ సర్విస్ మరియు స్థానికులైన వ్యక్తుల యొక్క సర్విస్ ను, ఏదైతే మినహాయింపబడుతుందో, రెండింటిని సారూప్యముగా చూడాలని వాదించినాడు. మే 3, 1979 నుండి అప్పీలుదారుడు ఒకే రకమైన వేతన శ్రేణి యందు మరియు అదే వివరణాత్మకమైన విధులను నిర్వర్తిస్తున్నాడనియు మరియు అప్పీలుదారుడు మే 19, 1989 నాటికి పది సంవత్సరముల సర్విస్ పూర్తి చేసినందు వలన అతను నియమాల ప్రకారము వేతన పెంపునకు అర్హుడు అని వాదించినాడు. శ్రీ వీరప్ప, విద్యావంతుడైన ప్రభుత్వ న్యాయవాది కర్నాటక ప్రభుత్వ ఉద్యోగుల (సర్విస్) నియమాలు, 1957 నందలి నియమము 6 యొక్క నిబంధన, 1976 నందు సవరించిన రీతిగా ఈ కేసు యొక్క వాస్తవాలకు వర్తిస్తుందని వాదించాడు. దానిని అమలు పరచుట ద్వారా, అప్పీలుదారుడు స్వచ్ఛందంగా పదోన్నతి కొరకు, ఇదే శాఖ యందు అయినప్పటి జూనియర్ అసిస్టెంట్ పదవిని ఎంచుకున్నందు వలన, అతను చాలా జూనియర్ అయినందు వలన, అతను పది సంవత్సరముల సర్విస్ తన సహోద్యోగులతో పూర్తి చేసుకుంటే తప్ప అతను పదోన్నతి అర్హుడు కాదు. ఆ తరువాత అతను పరిగణకు అర్హుడు అవుతాడు. అందువలన అప్పీలుదారుని యొక్క హక్కును తిరస్కరించుట యందు ధర్మాసనము సరియైన నిర్ణయమే తీసుకొన్నది.

కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితుల దృష్ట్యా, ఇప్పుడు ఉదయించే ఏకైక ప్రశ్న ఏమంటే – అప్పీలుదారుడు తన యొక్క మే 3, 1979 నుండి అక్టోబర్ 28, 1986 చేసిన సర్వీస్ ను నియమముల ప్రకారము పది సంవత్సరముల సర్వీస్ లెక్కించుటకు, ముందస్తు వేతన పెంపునకు కలుపుకొనుటు అర్హుడేనా? నియమాల యందలి నియమము 3 ఈ క్రింది విధంగా చదువ బడుతుంది:

"3. సమయానుకూల పురోగతి మంజూరు చేయుటకు అర్హత మరియు షరతులు:

షెడ్యూలులోని కాలమ్ (2)లో పేర్కొనబడ్డ పే స్కేల్ కలిగి ఉన్న ఒక ప్రభుత్వ ఉద్యోగికి సంబంధిత కాలమ్ (3)లో పేర్కొనబడ్డ వేతన ఎంపిక కాల స్కేలును నియామక అధికారి మంజూరు చేస్తారు, ఒకవేళ:

(a) పదోన్నతి కోసం సీనియారిటీని నిర్ణయించే ఉద్దేశ్యంతో స్థానిక అభ్యర్థి వర్క్ చార్జ్డ ఉద్యోగులు లేదా మరే ఇతర సర్వీసును మినహాయించి తాను నిర్వహించిన పదవిలో పదేళ్లకు తగ్గకుండా సర్వీసులో ఉండాలి;

సీనియార్టీ నియమాల యొక్క 6వ నియమము ఈ క్రింది విధంగా చదువబడుతుంది.

"ఒక ప్రభుత్వోద్యోగిని ప్రజా ప్రయోజనార్ధము ఒక సర్వీస్ నందలి ఒక తరగతి లేదా శ్రేణి నుండి, అదే వేతన శ్రేణి కలిగిన వేరొక తరగతి లేదా శ్రేణికి బదిలీ చేసినట్లయితే, పదోన్నతి కొరకు దానిని తరువాత నియామకము నందు మొదటి నియామకముగా పరిగణించరాదు, మరియు అట్లు బదిలీ చేయబడిన వ్యక్తి యొక్క సీనియార్టీని అతను ఎక్కడి నుండి అయితే బదిలీ చేయబడినాడో అక్కడి మొదటి నియామకము ఏ తరగతి లేదా శ్రేణి నుండి బదిలీ చేయబడిందో దానిని అనుసరించి తీసుకొనవలెను:

ఎప్పుడైతే ఆ బదిలీ అట్టి అధికా కోరిక మేరకు జరిగిందో, అప్పుడు అతను బదిలీ కోరిన స్థలము నందు వున్న తరగతి లేదా శ్రేణి యొక్క సీనియార్టీ జాబితా యందు, తన యొక్క బదిలీ కన్నా ముందు, అదే తరగతి లేదా శ్రేణి యందు తాను బదిలీ చేయబడిన తారీకును అనుసరించి దానికి లోబడి వుంటుంది:

ఒక వ్యక్తి ప్రజా ప్రయోజనము కొరకు బదిలీ చేయబడినప్పుడు, వాస్తవంగా ఆతను కలిగిన తరగతి లేదా శ్రేణికి బదిలీ చేయబడినాడో, బదిలీ చేయబడిన నాడు, అతని

యొక్క, అట్టి తరగతి లేదా శ్రేణికి మొదటి నియామకము జరిగిందో, దానికి అనుగుణంగా లోబడి వుంటుంది.

పై నియమాలను అన్నిటిని కలిపి చదవినట్లయితే, నియామక అధికారి, ఒకవేళ అతను తన యొక్క ప్రస్తుత హోదా నందు పది సంవత్సరముల సర్వీస్ ఒక స్థానిక వర్క్ చార్జెడ్ ఏదేని యితర సర్వీస్ లేదా వేరే సర్వీస్ ఏదైతే పదోన్నతి కొరకు సీనియార్టీ కొరకు లెక్కింపబడదో, దానిని తీసివేసిన అనంతరము, అతను ఏ హోదా యందు అయితే పది సంవత్సరముల సర్వీస్ తక్కువ కాకుండా పని చేయుచున్నాడో, ఆ ప్రభుత్వోద్యోగికి అనుసూచి యొక్క, రెండవ కాలమ్ నందు చూపబడిన వేతన శ్రేణి కలిగిన ఉద్యోగము చేయుచున్నాడో, అతనికి దానికి సంబంధించిన కాలమ్ 3 నందు చూపబడిన ఎంపిక చేయబడిన వేతన శ్రేణిని మంజూరు చేయాలి, సీనియార్టీ నియమాల యొక్క నిబంధన ప్రకారం, అతని కోరిక మేరకు జూనియర్ టెక్నీషియన్ నుండి మొదటి విభాగ సహాయకుడిగా బదిలీ చేయబడి అతను దాని యొక్క బాధ్యతలు స్వీకరించిన అనంతరము అతను 1వ డివిజనల్ అసిస్టెంట్ గా అక్టోబర్ 10, 1986 నుండి పరిగణించబడుతూ మరియు అతడు ఆ తేదీ నాడు వున్న సీనియార్టీ జాబితా యందు గల 1వ డివిజనల్ అసిస్టెంట్లలోకి జూనియర్ గా చూడబడుతాడు. ఒకవేళ, ఒకరి కన్నా ఎక్కువ మంది ఆ తేదీ నాడు చేరినట్లయితే వారు బదిలీ చేయబడిన జాబితా యందలి క్రమము ప్రకారము వారు సీనియార్టీగా చూపబడుతారు. అతడు 1వ డివిజనల్ అసిస్టెంట్ గా ఆ పదవి నందు అక్టోబర్ 28, 1986 నుండి పరిగణించబడుతున్నాడు, మరియు అతని పది సంవత్సరముల సర్వీస్, ఎప్పటి నుండి అయితే ఆ హోదా నందు వున్నాడో ఆ తేదీ నుండి అతని సీనియార్టీ తదుపరి ఉన్నత పదవి పదోన్నతి కోసము పరిగణించబడుతుంది. కర్నాటక ఉన్నత న్యాయస్థానము యొక్క ఏక సభ్య ధర్మాసనము దీనికి విరుద్ధంగా అభిప్రాయపడింది మరియు గౌరవనీయ ధర్మాసనము, గౌరవనీయ ఏకసభ్య ధర్మాసనము "పదోన్నతి" అన్న పదము యొక్క అర్థాన్ని సరియైన రీతిలో పరిగణించలేదని ఎత్తి చూపింది. మా అభిప్రాయమందు ట్రిబ్యూనల్ నియమాలను సరియైన రీతిలో అర్థ వివరణ చేసింది. ఈ పరిస్థితుల యందు, ట్రిబ్యూనల్ యొక్క తీర్పు నందు మేము ఎలాంటి చట్టవి ధ్ధతను కనుగోనలేకున్నాము.

తదనుగుణంగా, అప్పీలు కొట్టివేయడమైనది. ఖర్చులు లేవు.

*సివిల్ అప్పీల్ నెం. /1996*

*(SLP (C) నెం. 3252/94 నుండి ఉత్పన్నమైనది)*

అనుమతి మంజూరు చేయబడింది.

ఈ కేసు నందు అప్పీలుదారు, తన సీనియార్టీ జనవరి 23, 1992 నాడు ప్రచురించిన జాబితా ప్రకారము శేరిస్తేదర్ శ్రేణి యందు నిర్ణయించబడిందని మరియు అది చివరి దానిగా నిర్ణయింపబడిందని, అందువలన తాను సమయానుకూల పురోగతి పొందుటకు అర్హుడేనని హక్కుగా కోరినాడు, నిజానికి, సీనియార్టీ అతను ఎప్పటి నుండి అయితే తాలూకా సేరిస్తేదర్ గా పదోన్నతి కల్పించబడి అది చివరిగా నిర్ణయించబడిందో అప్పటి నుండి అతని సీనియార్టీ లెక్కించాలి. అది అంతిమం అయినందు వలన, అది పది సంవత్సరముల సర్వీస్ నిర్ణయించుటకు మరియు సమయానుకూల పురోగతి కొరకు ఆధారమవుతుంది. ఈ సీనియార్టీ జాబితా ప్రకారము స్పష్టంగా అతడు పది సంవత్సరముల సర్వీస్ పూర్తి చేయలేదు. అందువలన అతనికి తప్పుగా చెల్లించిన మొత్తాన్ని రాబట్టుటకు ప్రొసీడింగులు జారీ చేయబడినవి. ట్రిబ్యునల్ 1992 నవంబర్ 5న దరఖాస్తు నంబర్ 3367/92లో ఇచ్చిన ఉత్తర్వుల ద్వారా ఆయన పిటిషన్ ను కొట్టివేసింది. పైన తెలిపిన వివరణ ప్రకారము, అప్పీలుదారు అట్టి వేతన పెంపు చెల్లింపునకు అర్హుడు కానప్పటికీ, అతనికి ఇంత వరకు చెల్లించిన వేతన బకాయిలను తిరిగి రాబట్టవద్దు. అతను వేరే విధంగా ఈలోపులో పదోన్నతికి అర్హుడైతే తప్ప, లేకపోతే పది సంవత్సరముల సర్వీస్ ను పూర్తి చేసిన వెంటనే, అతనికి వేతన పెంపుదల గురుంచి పరిగణించబడాలి.

అప్పీలు కొట్టివేయబడింది.

తర్జుమా చేయబడిన ఇంగ్లీష్ పేజీలు: 4

సంబంధిత తెలుగు పేజీలు: 5

అనువాదకుడు: సత్యనా యణ బివి.